

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శనివారం। 30। మే। 2026




# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ బడులు

- బడిబాటపై పాటల సిడి ఆవిష్కరణ

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వనరులు, నాణ్యత విద్యార్థుల నమోదు విద్యా ప్రమాణాలు, సౌకర్యాలు నాణ్యమైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య జీవన నైపుణ్యాలతో కూడిన విద్య, స్పోర్ట్స్, గేమ్స్ వ్యాయామశీ, యోగ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అన్నింటినీ తెలియజేసే ప్రభుత్వ ఉపాధ్యాయులు తిరుమల నాగేంద్ర కుమార్ రచించిన  బడిబాట పాటల సిడిని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

మిగతా 2లో..





# ప్రగతి పనుల్లో రాజీ లేదు

- ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి
- నషా ముక్త్ భారత్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:**

వెనకబడిన జిల్లా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్పి నితికా పంత్ లతో కలిసివందేమాతర గీతం ఆలపించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రజలకు అందించే పౌష్టిక ఆహారం, ప్రజల ఆరోగ్యంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య పరంగా ప్రత్యేక దృష్టి సారించి, రోగులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో 464 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని గుర్తించడం జరిగిందని, వారిలో జిల్లా అధికారులు ఒక్కొక్కరిని దత్తత తీసుకొని, నెలకు సరిపడా మందులు, పౌష్టిక ఆహారం అందించడం ద్వారా వారిని రోగముక్తులు చేయాలన్నారు. చాలామంది రోజు దగ్గు, బరువు తగ్గుదల, ఆరోగ్య క్షీణతపై బయటకు చెప్పకుండా లో లోపల మదన పడుతుంటారని, బయటకు చెబితే సమాజం చిన్నచూపు చూస్తారని ఎవరికి చెప్పకుండా



మిగతా 2లో..



# యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- ఎస్సీ,ఎస్టీ హబ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించు కోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.జాతీయ ఎస్సీ,ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ వ్యాపారవేత్తల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే యువత పారిశ్రామిక రంగంలో

మిగతా 2లో..

- పర్యావరణాన్ని పాడు చేయొద్దు
- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

# వరి కొయ్యలను కాల్చొద్దు





**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:**

రైతులు వరి పంట కోసిన తర్వాత పొలంపై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని, అందువల్ల ఎవరు  వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.  శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న గిరక బావి గూడెంలో రైతులు వరి కొయ్యలను పొలంపైనే తగలబెడుతున్నారని తెలుసుకొని అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడారు.

మిగతా 2లో..



# పకడ్బందీగా ఆవిర్భావ వేడుకలు

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో కలిసి

మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శనివారం । 30 । మే । 2026

# వరి కొయ్యలను కాల్చొద్దు

(మొదటి పేజీ తరువాయి)

వరికొయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని ఆ భారం కూడా రైతుల పైన పడుతుందని అన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ



కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని, వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి కోయ్యలను తగలబెట్ట వద్దన్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో వరి కొయ్యలను తగలబెట్టడం వలన ప్రాణాపాయం సంభవించిన విషయాలను ఆయన గుర్తు చేశారు. రైతులు వరికొయ్యలను తగలబెట్టకుండా ఉండేందుకుగాను వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ వరి కొయ్యలను పొలం పైన



తగలబెట్టడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా, భూములు సారవంతం కోల్పోతాయని, అందువల్ల ఎవరు తగలబెట్టవద్దని చెప్పారు. ఎవరైనా ఇలా వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల ప్రమాదాల సంభవిస్తే అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు జిల్లా కలెక్టర్, ఎస్పీ వెంట ఉన్నారు.

# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ బడులు

(మొదటి పేజీ తరువాయి)

మధుసూదన్ నాయక్‌తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం తన ఛాంబర్ లో ఆవిష్కరణ చేశారు. (ఇంచార్జి జిల్లా విద్యాధికారి), గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.మురళీకృష్ణ , అలాగే ఈ పాటను రచించిన రచన చేసినటువంటి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు తిరుమల నాగేంద్ర కుమార్, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎంఎన్ విజయకుమార్ సహకారంతో ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల గురించి విద్యార్థుల కలల గురించి అద్భుతంగా ఎంతో అద్భుతంగా పాడిన రచన చేసిన ఈ పాట ప్రతి పాఠశాలలో ప్రతి పాఠశాలలో విద్యార్థులకు తెలియజేస్తూ గురువులు విద్యార్థులు ముందుకు తీసుకెళ్లి విద్యార్థులు నమోదును వేగవంతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆమె తెలియజేశారు. రచన చేసిన రచయితను తిరుమల నాగేంద్ర కుమార్‌ను అభినందించారు.

# ప్రగతి పనుల్లో రాజీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన చెందు తుంటారని, అలాంటి వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించి సరైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. చికిత్స ద్వారా క్షయ వ్యాధి నయం అవుతుందని, చికిత్సలు పొందాలని అవగాహన కల్పించడం ద్వారా క్షయ వ్యాధిని అరికట్టాలన్నారు. యువత మాదక ద్రవ్యాలకు, మత్తుకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, నషా ముక్త్ భారత్ వైపు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై అడుగులు వేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నషా ముక్త్ భారత్ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాయని, అదేవిధంగా స్వయం సహాయక సంఘాల సహకారం తీసుకోవడం ద్వారా మరింత మెరుగైన చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సమాజంలో జరిగే అరాచకాలపై మౌనంగా ఉండొద్దని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా నడుచుకోవాలని సూచించారు. ప్రజా వ్యతిరేఖ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, ఆకాంక్షిత జిల్లాలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ హరిత జిల్లాలో ఆయా శాఖల వారీగా చేపడుతున్న సేవలు, సంక్షేమ, అభివృద్ధి పనులపై గవర్నర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎస్పి నితికా పంత్ జిల్లాలో శాంతి భద్రతల పట్ల, మాదక ద్రవ్యాల నివారణ కోసం చేపడుతున్న చర్యలపై వివరించారు.

అంతకు ముందు హెలికాప్టర్ ద్వారా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్, ఎస్పి, జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం తీసుకున్న కలెక్టర్ కు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ధృవపత్రం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి లకు జిల్లా అధికారులు జ్ఞాపికను అందజేశారు. ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు లు గవర్నర్ కు పుష్ప గుచ్చం అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, అదనపు ఎస్.పి. (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

రాణించాలని, రాష్ట్ర,దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఎస్సీ,ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లు, ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకొని



వ్యాపార రంగంలో ముందుకు రావాలని కోరారు. వ్యాపార కేంద్రాలు,పరిశ్రమలు ఎలా ఏర్పాటు చేసుకోవాలి, వ్యాపార నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటనే అంశాలపై చాలా మంది యువతకు సరైన అవగాహన లేదని పేర్కొన్నారు.అలాంటి వారికి మార్గనిర్దేశం చేయడంలో మిక్కి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. విజయం సాధించిన పారిశ్రామిక వేత్తల అనుభవాల నుంచి స్ఫూర్తి పొందడంతో పాటు, వ్యాపారంలో ఎదురైన వైఫల్యాల నుంచి కూడా గుణపాఠాలుగా నేర్చుకోవాలని సూచించారు.యువతలో వ్యాపార దృక్పథాన్ని పెంపొందించి వారిని సమర్థవంతమైన వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలు సమాజ అభివృద్ధికి దోహద పడతాయని అన్నారు.పరిశ్రమల స్థాపనలో అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. నిబద్ధత, కృషి,సంకల్పం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని యువతకు సందేశం ఇచ్చారు.ఈ సదస్సులో మాదిగ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షులు తక్కెళ్ల విప్లవగాంధీ, ఎన్ఎస్ఎస్ హెచ్‌డ్ ఇంచార్జి ఎస్.సురేష్,ఎస్ఎండిసి డిజిఎం హరి కిషన్,డిఐసి అడిషనల్ డైరెక్టర్ శోభారాణి,టీఎస్టీపోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్,ప్రచార కార్యదర్శి ఉమాపతి,కోశాధికారి శ్రీనివాస రాజు,జిల్లా సమన్వయ కర్త పడిదల శంకర్,డైరెక్టర్ దుబ్బ నాగేశ్వర్,మహిళా విభాగం అధ్యక్షురాలు కవిత,నాగేంద్ర గౌడ్, రవివర్మ,పడిదల జానకిరామ్, నమోనా గ్లోబల్ వెంచర్ ఫౌండర్ బొడ్డు రిషి, ఎస్సీ,ఎస్టీ పారిశ్రామిక వేత్తలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఆవిర్భావ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 2న జరుపుకొనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై అధికారులు సమ న్వయంతో పని చేయాల్సిందిగా సూచించారు. తెలం గాణ అవతరణ దినోత్సవం రోజున జాతీయ పతాకా విష్కరణలో భాగంగా కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ (నిర్వహణ నియ మాల)ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ తయారు చేయాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు



ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు. తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, అమరవీరుల స్థూపం, స్టేజ్ అలంకరణలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో అంజి రెడ్డి,మునిసిపల్ కమిషనర్ లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా పర్సనల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన తిరుపతి

### శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి ఏరియాలో జి.ఎం కార్యాలయంలో ఏరియా ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సత్తుపల్లి, కొత్తగూడెం ఏరియా పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏరియా ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల బొకేతో సన్మానించారు.అనంతరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ కార్మికులకు రావలసినప్రమోషన్స్ ,ఇంక్రిమెంట్స్ సకాలంలో ఇచ్చే విధంగా చూడాలని కోరారు. కార్మికుల సంక్షేమం సమస్యల పరిష్కారం సంస్థ అభివృద్ధికి పరస్పర సహకారం అందే విధంగా చూడాలని, యాజమాన్యం మరియు కార్మికుల సత్సంబంధాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

ఏరియా పర్సనల్ మేనేజర్ తిరుపతి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని కార్మికులకు న్యాయం చేసేలా సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్.ఓ.టు జి.ఎం బొల్లం శ్రీనివాస్ , జే.వి.యర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ , కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ , జే.వి.ఆర్ సి.హెచ్.పి డీ.జీ.ఎం సోమశేఖర్ , సంక్షేమ అధికారి శ్రీనివాస్ ఇతర ఉన్నతాధికారులు ఐఎన్టీయూసీ ప్రతినిధులు పోగల నాగేశ్వరరావు , మోహన్ , రషీద్ , రాజేందర్ , వెంకటేశ్వర్లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 44 చట్టాలను యధావిధిగా కొనసాగించాలి

### వ్యతిరేక విధానాలతో కార్మికులకు నష్టం.

### బీజేపీ ప్రభుత్వం పై మండి పడ్డ ఏఐయూటీసి

**ఆదిలాబాద్, అక్షిత న్యూస్:**

ఏఐటీయూసీ ఆదిలాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని శంకర్ రావు భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు భారతల గోవర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంకు ముఖ్యతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వా.విలాస్ గారు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం 2014లో ఏర్పడ్డ తరువాత బడా పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కార్మికుల శ్రమను దొచి పెడుతుందని,

100 సంవత్సరాలకు పైగా పోరాడి సాధించు కున్న 44 కార్మిక చట్టాలను కుదించి 4 కోడ్ లుగా తీసుకోచ్చి కార్మికుల నడ్డి విరుస్తూ 8 గంటల పని దినాన్ని 10 నుండి 12 గంటలకు పెంచే కుట్రలు కుతంత్రాలు బీజేపీ మోడీ ప్రభుత్వం చేస్తుందని ఖబర్దర్ బీజేపీ ప్రభుత్వమా దేశంలో దాదాపుగా 55 కోట్ల మంది కార్మికులు ఉన్నారు కార్మికులు






కన్నెర్రా చేస్తే బీజేపీ ప్రభుత్వం ను కూల్చడం పెద్ద మాటకాదు

బీజేపీ ప్రభుత్వం తీసుకోచ్చిన 4 కోడ్ లను వెంటనే రద్దు చేసి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని బీజేపీ ప్రభుత్వంను డిమాండ్ చేశారు లేని పక్షం లో ఈ సంవత్సరం ఆఖరి లోగా జిల్లా రాష్ట్ర మహాసభ లు జరుపుకొని మహాసభలల్లో మోడీ ప్రభుత్వం ఆవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యాచరణ రూపొందించుకొని రానున్న రోజుల్లో మిల్టెంట్ పోరాటాలకు సిద్ధం కాబోతున్నామని కేంద్ర ప్రభుత్వం ను హేచ్చరించారు.

ఈ కార్యవర్గ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ కార్యవర్గ సభ్యులు ఏ. చంద్రకళ, కీర్తి రమణ, కే. గంగయ్య, కే. గోదావరి, SK. ఉస్మాన్, జె. రుక్మిణి, ఆలంలు ఉన్నారు

# ఓటరు జాబితాల సవరణకు జిల్లా యంత్రాంగం సిద్ధం

### డూప్లికేట్ ఓటర్లపై ప్రత్యేక పరిశీలన

### అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు నమోదు లక్ష్యం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలో జూన్ 15వ తేదీ నుండి నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు.

శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి పాల్గొన్న కలెక్టర్, జిల్లాలో చేపట్టనున్న ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమంపై రాష్ట్ర ఎన్నికల అధికారులకు కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ.. ఎన్నికల జాబితాల ఖచ్చితత్వం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి అత్యంత కీలకమని, జిల్లాలో అర్హులైన ప్రతి పౌరుడి



పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.

ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వేలను కచ్చితత్వంతో నిర్వహించేందుకు బిఎల్ఓలు, సూపర్వైజర్లు, ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన లేదా వలస వెళ్లిన ఓటర్ల పేర్ల తొలగింపు, డూప్లికేట్ నమోదుల పరిశీలన వంటి అంశాలను అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తామని తెలిపారు.



ఇంటింటి సర్వే ప్రక్రియను కచ్చితత్వంతో నిర్వహించి, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన మరియు వలస వెళ్లిన ఓటర్ల వివరాల నవీకరణను సమయపాలనతో పూర్తి చేస్తామని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

ప్రజలకు ఎన్నికల నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, ఎన్నికల సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అభ్యంతరాలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సర్‌పై వచ్చే ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి సమయపాలనతో పరిష్కరించేలా చర్యలు ఉంటాయని, జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిలో అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అమరేందర్, అర్డీవోలు సురేష్ బాబు, బన్సీలాల్ , యాదగిరి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, అన్ని మండలాల తహశీల్దార్లు, జిపిఓలు లు, ఏఈ ఓ లు, వి ఎల్ ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### తడిసిన ధాన్యం సేకరణకు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

### ఇప్పటి దాకా 80 శాతం సేకరణ పూర్తి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** తడిసిన ధాన్యం సేకరణ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, తూకం వేసి తరలించడానికి సిద్ధంగా ఉన్న బస్తాల వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగి ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ సారి వరి దిగుబడి, కొనుగోలు కేంద్రాలకు రాక పెరిగిందని, జిల్లాలో నిన్నటి వరకు 2 లక్షల 33 వేల 758 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటి దాకా 80 శాతం కొనుగోలు చేశామని తెలిపారు. డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలు ధాన్యం, గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేసేలా మండలాలకు ప్రత్యేక అధికారులు, అన్ లోడింగ్ వద్ద అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కొనుగోళ్ల ప్రక్రియ పై ప్రతి రోజు ఉదయం అన్ని శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేస్తూ కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లో కొంత వర్షం కురిసిందని, దీంతో తాను తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించానని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అపరల్ పార్క్, గోదాములకు



తరలించి.. అక్కడ అన్ లోడింగ్ చేయిస్తున్నామని, హమాలీ లకు నీరు, ఆహారం అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.వర్షం కారణంగా తడిసిన ధాన్యం సేకరణ విషయంలో ఇబ్బందులు లేవని, రైతులు ఈ విషయంలో ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు. తూకం వేసి ఉన్న ధాన్యం బస్తాలను తరలించడానికి వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.

అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని, సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరిశీలనలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా పథకాలు అమలు

### రాష్ట్రంలో ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజ్ కింద 57 వేల కోట్ల రుణాలు పంపిణీ చేశాము

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద మెగా బ్యాంక్ లింకేజీ రుణాల మేళా

### హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### బ్యాంక్ లింకేజ్ రుణాలు, ధాన్యం కొనుగోలు కమిషన్ చెక్కుల పంపిణీ

**రాజన్నసిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్స వాల కింద మహిళా స్వయం సహాయక సభ్యులకు బ్యాంక్ లింకేజీ రుణాల పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్కే ఫంక్షన్ హాల్ లో

శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

#### రుణాల పంపిణీ..

337 సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ. 40 కోట్లు, ఎఫ్ పీసీ, ఎఫ్ పీజీ సీఐఎఫ్ కింద 42 సంఘాలకు రూ.1 కోటి ఐదు లక్షలు, శ్రీనిధి రూరల్ కింద 278 సంఘాలకు రూ.7 కోట్ల 13 లక్షలు, బ్యాంక్ లింకేజీ మెప్మా రుణాలు 55 సంఘాలకు రూ.6 కోట్ల 33 లక్షలు, శ్రీ నిధి మెప్మా 61 సంఘాలకు రూ. కోటి 50 లక్షల విలువైన చెక్కులను మహిళా సంఘాల బాధ్యులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే సంఘాలకు రూ.11,36,113 కమిషన్ చెక్కును అందజేశారు. స్టాళ్లు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మార్చి 6 వ తేదీన 99 రోజుల కార్యాచరణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై వివరించడం.. భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు కార్యక్రమం కోసం ప్రభుత్వం ఈ కార్యాచరణ అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు 57 వేల కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలు మంజూరు చేశామని వెల్లడించారు. రుణాలకు సంబంధించిన వడ్డీని తిరిగి చెల్లించామని తెలిపారు.

ప్రతి మహిళను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రజా



ప్రభుత్వం వివిధ పథకాలు, రుణాలను మంజూరు చేస్తుందని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 60 శాతం మహిళల సంఘాలకే ఇచ్చామని తెలిపారు.

ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళ్తున్నామని, ప్రజలను, మహిళలను భాగస్వా ములను చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని, సిరిసిల్ల లో 37వేల మందికి ఇస్తున్నామని వెల్లడించారు. రెండో దశలో కోటి చీరలకు ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. మహిళా సంఘాలకు మంజూరు చేసిన బస్సులతో ప్రతి నెలా రూ.68 వేల ఆదాయం వస్తుందని వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఉత్తమ పనితీరుతో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మహిళా సంఘాలకు ఆద్వర్యంలో ఎరువుల షాపు లు ఇవ్వాలని, మహిళా సంఘాలకు ప్రతి మండలానికి ఒకటి రైస్ మిల్లు ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్ లలో ఉచిత ప్రయాణం పథకం కేరళలో కూడా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. చక్కటి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని తెలిపారు.

అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. రైతులకు ఒకే సారి రూ. రెండు లక్షల రుణ మాఫీ చేశామని, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నా యని పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణాలకు రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించడం ఎక్కడా లేదని స్పష్టం చేశారు. వచ్చే నెల జూన్ 2వ తేదీ తరువాత మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. మహిళలు రాజకీయ రంగంలోకి కూడా రావాలని సూచించారు. మన జిల్లా అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపి మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మార్చి 6 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంక్షేమ వారోత్స వాల్లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన, మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధము పరిష్కారాల చట్టం 2013 వివిధ అంశాలపై అవగాహన కల్పించామని వెల్లడించారు. జిల్లాలోని మహిళా సంఘాలు తీసుకుంటున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి వైపు ఉపయోగించాలని పిలుపు నిచ్చారు.

మహిళా స్వయం సహాయక సంఘాల ఎన్ పీఏ తక్కువగా ఉందని తెలిపారు. మన జిల్లా నుంచి ఉత్తమ అవార్డ్ తీసుకున్నామని గుర్తు చేశారు. బ్యాంక్ రుణాలను తినుబండారాలు, కిరాణా షాప్, మగ్గం వర్క్, ఇతర ఉపాధి పొందే వాటి కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ప్రభుత్వ సబ్సిడీ పథకాలు ఉన్నాయని, వాటి వివరాలు సంబంధిత శాఖల వద్ద పొందాలని పిలుపు నిచ్చారు.

జిల్లాలో ఆయా మండలాలకు కేటాయించిన బస్సులతో ప్రతి నెలా ఆదాయం వస్తుందని వివరిం చారు. సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

ధాన్యంకొనుగోళ్లు మహిళా సంఘాల ఆద్వర్యంలో కొనసాగుతున్నాయని, విజయవంతంగా కొనుగోలు చేస్తున్నారని వెల్లడించారు. వృద్ధ మహిళలు, కిశోర బాలికలకు మహిళా సంఘాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

బ్యాంక్ ల కార్యకలాపాలు, అకౌంట్ తీయడంపై అవగాహన కిశోర బాలికలకు వస్తుందని, వారు సామాజిక అంశాలు, స్వయం సమృద్ధి తదితర అంశాలపై చర్చా చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం మహిళలే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని, స్కూల్ యూనిఫాంలు కుట్టించే బాధ్యత, అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనులు మహిళా సంఘాలతో చేయించామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏమైనా స్వయం ఉపాధి ఆలోచనలు, ఇతర సహాయం కోసం అధికార యంత్రాంగం సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు.

కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు, వీర్నపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాములు నాయక్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు. తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకోవాలి

### నాణ్యత ప్రమాణాలతో ఇండ్ల నిర్మాణం చేపట్టాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలి

### పాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం ఉదయం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు బోనాసి జ్యోతి శిరీష, గౌరమ్మల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని నాణ్యత ప్రమాణాలతో ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.



ప్రతి అర్హ కుటుంబం గౌరవప్రదమైన జీవనం గడపడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంటి నిర్మాణాన్ని సమయానికి పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

అంతేకాకుండా గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల పరిస్థితిని కూడా కలెక్టర్ పరిశీలించారు. గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట బిజినపల్లి మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ అధికారులు, హౌసింగ్ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రవేశ పరీక్షలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన రుష్మిత

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కార్పొరేట్ కళాశాలలలో చేరేందుకై మేధా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన ప్రవేశ పోటీలో వేంసూరు మండలం, మర్లపాడు గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.రుష్మిత ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.



దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మేధా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మార్చినెలలో ప్రతిభ గలిగిన నిరుపేద వర్గాలకు చెందిన బాలికలకు ప్రవేశ పరీక్ష నిర్వహించింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించారు.పాల్గొన్న వారిలో మర్లపాడు ఉన్నత పాఠశాల విద్యార్థిని రుష్మిత జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. రుష్మితకు మేధా చారిటబుల్ ట్రస్ట్ ఇంటర్ ఉచిత విద్యను తమకళాశాలలోఅందించి ఎంబిబియస్ లేదా డిగ్రీ వరకు ఏ కార్పొరెట్ కళాశాలలో చేరినప్పటికి అయ్యే ఖర్చు మొత్తాన్ని సంస్థ భరిస్తుంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబ వర్గా లకు చెందిన తనను ఎంపిక చేసిన మేధా చారిటబుల్ ట్రస్ట్‌కు రుష్మిత కృతజ్ఞతలు తెలిపింది.బైపీసి విభాగం నుండి ఎంబిబియస్.ఉన్నత విద్యను చదవాలనే తన కలను నెరవేరుస్తున్న మేధా చారిటబుల్ ట్రస్ట్ నిజం చేస్తున్నందుకు తాను ఎంతో కృతజ్ఞురాలినని తెలిపింది.

రుష్మిత తండ్రి రాఘవులు మర్లపాడు గ్రామానికిచెందిన వారు.రుష్మిత తన పదవ తరగతివరకు స్థానిక ఉన్నత పాఠశాలలో పూర్తి చేసారు. తనను ఈ స్థాయిలో నిలిపిన తల్లిదండ్రులకు, గురువు లకు ధన్యవాదాలు తెలిపింది.

# మహిళల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** రాష్ట్రంలో ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని, మహిళల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ అన్నారు. శుక్రవారం నగరంలోని



23వ డివిజన్ పరిధిలోని సీతారాంపూర్‌లో మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి మహిళలలు, పేదల సంక్షేమమే లక్ష్యంగా సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు.సహకారక సంఘాలలో పనిచేసే మహిళలకు వడ్డీ లేని రుణాలను 5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచిన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురానుందన్నారు.అర్హులైన ప్రతి మహిళకూ ఈ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుమ్మడి రాజకుమార్ మహిళా సంఘాల సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలకు నిప్పు...పంటలకు ముప్పు..!

### అజాగ్రత్తతో బుగ్గి అవుతున్న రైతుల కష్టం

### అప్రమత్తతతోనే మేలు

### రైతులు వరికోయలకు నిప్పు పెట్టొద్దు

### రామన్నపేట ఎస్ఐ డి. నాగరాజు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రైతులు ఎండిన వరికోయలకు, ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారానికి నిప్పు పెట్టవద్దని రామన్నపేట ఎస్ఐ డి. నాగరాజు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వీస్తున్న వేడి గాలుల కారణంగా చిన్న మంటలు కూడా వేగంగా వ్యాపించి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. వరికోయలకు నిప్పు పెట్టడం వల్ల మంటలు సమీపంలోని ఇండ్లు, గడ్డివాములు, వ్యవసాయ పొలాలకు వ్యాపించి




ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ చేతులారా ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దన్నారు.ప్రకృతిని కాపాడితే అది మన ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్న ఆయన.. గ్రామాలను పచ్చగా, సురక్షితంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇకపై ఎవరైనా వరికోయలకు నిప్పు పెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామన్నపేట ఎస్ఐ డి. నాగరాజు స్పష్టం చేశారు.





# ఆసిఫాబాద్‌లో గవర్నర్ పర్యటన : అభివృద్ధి సమీక్ష

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో హెలికాప్టర్ ద్వారా జిల్లా కలెక్టరేట్‌కి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఘన స్వాగతం లభించింది.



జిల్లా కలెక్టర్ హరిత, జిల్లా ఎస్పీ నీతికా పంత్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పుష్పగుచ్ఛాలు అందజేసి గవర్నర్‌ను ఆహ్వానించారు.



పోలీసు విభాగం అందించిన గార్డ్ ఆఫ్ హానర్ స్వీకరించిన అనంతరం, గవర్నర్ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై అధికారులతో విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ పర్యటనలో పరిపాలనా పనుల వేగం, ప్రజా సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల స్థితిగతులపై ప్రత్యేక చర్చ జరిగింది.

# డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** డ్రైనేజీల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించటమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ అన్నారు. గ్రామంలో 1వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ తక్షణ చర్యలు చేపట్టారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న సర్పంచ్ స్వయంగా ఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు నిర్వహింపజేశారు. సర్పంచ్ పర్యవేక్షణలో పనులు పూర్తి చేయడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్, ఒకటో వార్డు సభ్యురాలు గోగు ప్రమీల, రమేష్ యాదవ్, నేరటి రమేష్, కూనూరు మహేష్ గౌడ్, మేడి కృష్ణ, మనం సిద్ధేశ్వర్, జిల్లా గోపాల్, భోగ ఈశ్వరయ్య,



బడుగు శివ, కూనూరు కబీర్దాస్, బైకాని నరేష్ యాదవ్, జిల్లా వెంకటేష్, భోగ చిరంజీవి, గోగు మహేష్ యాదవ్, గోగు నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడే హంతకుడు

### -పార్వతమ్మ మర్డర్ కేసులో కీలక విషయాలు

### వెల్లడించిన నాగర్ కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం ఖానాపూర్‌లో ఈ నెల 26న హత్యకు గురైన పార్వతమ్మ కేసును పోలీసులు చెందించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...ఖానాపూర్ గ్రామానికి చెందిన సంకి రాములు మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 2012 లో అదే గ్రామానికి చెందిన మొగుతల్ల పార్వతమ్మ(46) అనే మహిళా తో అక్రమ సంభందం ఏర్పడింది. అయితే తమ అక్రమ సంబంధానికి పార్వతమ్మ భర్త అడ్డుగా ఉన్నాడని 2016 లో ఇద్దరు కలిసి హత్య చేసి జైలుకు వెళ్లారు. బెయిల్ పై వచ్చి మళ్లీ సహజీవనం కొనసాగించారు. ఈ క్రమంలోనే రాములు కు ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దోకూరి లక్ష్మీ భర్త కు దూరంగా ఉంటుంది. ఆ మహిళతో రాములుకు అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ విషయం పార్వతమ్మకు తెలిసి తరచూ రాములతో గొడవ పడుతూ






ఉండేది. ఎలాగైనా పర్వతమును అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం ఈనెల 26న పార్వతమ్మకు మోతాదుకు మించి మద్యం తాపీ పక్కనే ఉన్న కర్రతో తలపై కొట్టి కత్తితో గొంతు కోశాడు. రాములు ఆ విషయాన్ని లక్ష్మికి ఫోన్ చేసి చెప్పడంతో ఆమె ఘటన స్థలానికి వెళ్ళింది. లక్ష్మి మృతురాలు పార్వతమ్మ కాళ్ల మెట్టెలు, చెవిలో ఉన్న బంగారం, తన మొబైల్ ఫోన్ తీసుకొని అక్కడ నుంచి హౌసింగ్ బోర్డ్ లోని అద్దె ఇంటికి వెళ్లారు. రక్తపు మరకలు అంటిన బట్టలు మార్చుకొని అగ్గిపెట్టె తీసుకొని ఖానాపూర్ శివారులోని ఘటనా స్థలానికి వెళ్లి మొక్కజొన్న ఫోటోలో మృతదేహాన్ని వేసి కాల్చారు. పొలం యజమానించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితులు రాములు, లక్ష్మిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు పోలీసులు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శనివారం । 30 । మే । 2026

# గాలివాన బీభత్సం

## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రకృతి బీభత్సం సృష్టించింది...

**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి:**
సిరిసిల్ల పట్టణ ప్రాంతంలో వీచిన భారీ గాలి దుమారానికి శాంతినగర్ లో ఒకటి చిట్యాల గౌరీ శంకర్ సువర్ణ వారి ఇల్లు మామిడాల సుజాత రామదాసు రెండు ఇండ్లు పూర్తిగా దెబ్బ తిన్నాయి ఇల్లు పక్కన ఉన్న బిల్డింగ్ పైనున్న షెడ్డు కూలిపోవడంతో ఈ పక్క ఇంటి మీద పడడంతో ఒకేసారి భారీ శబ్దం రావడంతో ఇంట్లో బండారాలు పడడంతో భయభ్రాంతులకు గురయ్యారు అలాగే ఒకరికి గాయాలయ్యాయి ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వాళ్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు అలాగే పట్టణంలో పలుచోట్ల ఒక భారీ వృక్షం వేర్లతో సహా పెకిలించుకుని విద్యుత్ తీగలపై పడింది...

ఈ ప్రమాద తీవ్రతకు విద్యుత్ స్తంభం విరిగిపోయి, దానిపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కూడా నేలకూలింది.ప్రమాదం జరిగిన







సమయంలో ఆ ప్రాంతంలోనే ఆగి ఉన్న ఒక కారుపై విద్యుత్ తీగలు పడటంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు...

అదృష్టవశాత్తు కారులో ఉన్న వ్యక్తికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు...

ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. భారీ వృక్షం కూలిపోవడంతో ఆ మార్గంలో రాకపోకలకు కూడా స్వల్ప అంతరాయం కలిగింది..

అప్రమత్తమైన సిరిసిల్ల పోలీసులు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. కారులో ఉన్న వ్యక్తి ప్రాణాలతో బయటపడటం దేవుడి దయ అని స్థానికులు పేర్కొంటున్నారు..

విద్యుత్ లైన్లు తెగిపడటం వల్ల ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉండేదని, కారులో ఉండటంతో వ్యక్తికి రక్షణ లభించిందని అధికారులు వెల్లడించారు..

ట్రాన్స్‌ఫార్మర్ కూలిపోవడంతో ఆ ప్రాంతమంతా విద్యుత్ వ్యవస్థ ధ్వంసమైందని, మరమ్మతులకు సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏ క్షణంలోనైనా ఏదైనా జరగవచ్చునని భావించిన ప్రజలు స్థానికంగా ఇటువంటి పాత చెట్లు ఏవైనా ఉంటే ముందు గానే తొలగించాలని కోరుతున్నారు. ఏదేమైనా భారీ ప్రమాదం తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



# పేదలకు ఆపన్నహస్తం

## 150 మంది లబ్ధిదారులకు రూ.60లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**
మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన లబ్ధి దారులకు ఆర్థిక సహాయం చెక్కులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని మిర్యాల గూడ, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల, మిర్యాలగూడ పట్టణానికి చెందిన సుమారు 150 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.60 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

అనంతరం మాడ్గులపల్లి మండలానికి చెందిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిద న్నారు. పేదప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయాన్ని సకాలంలో అందిస్తోం దన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, ఆపదలో ఉన్న ప్రతి పేదవాడిని ఆదుకోవడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, ఆవుల దేవేందర్ రెడ్డి, ఆర్. జగ్గారెడ్డి, రవీందర్ రెడ్డి బసవయ్య గౌడ్, మంద సైదులు, బుచ్చిరెడ్డి, ఆర్.ఎల్లారెడ్డి, కృపాకర్ రావు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం

## కల్వకుర్తి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహేందర్ రావు

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని కల్వకుర్తి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహేందర్ రావు సూచించారు శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గంలో వేపూరు గ్రామపంచాయతీ పరిధిలో కోనేరు ఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహేందర్ రావు పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల "ఈ శ్రమ పోర్టల్ నమోదు చేసి వారికి సామాజిక భద్రతతో పాటు యువత సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు.

**ప్రయోజనాలు:**

1) ఇందులో చేరిన ప్రతి అసంఘటిత కార్మికుడికి 12 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డు (యూనివ ర్సల్ ఐడెంటిఫికేషన్ నెంబరు) ఇవ్వడం జరుగుతుంది.

2) ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వర్తింపజేయడం జరుగుతుంది.

3) ఇందులో నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన క్రింద రూ. 2 లక్షల ప్రమాద మరణ / అంగ వైకల్య బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుంది.

4) ప్రభుత్వం అసంఘటితరంగ కార్మికులను ద్దేశించి చేసే పథకాలు ఉ విధానాలకు ఈ డేటాబేస్ని ప్రామాణికంగా తీసుకోనున్నారు.

5) వలస కార్మికులు ఎక్కడ ఉన్నారో గుర్తించి వారికి ఉపాధి కల్పించడం. ఈ పథకంలో చేరడానికి




అర్హులు ఎవరంటే

1) 16 నుండి 59 సంవత్సరాల వయస్సులోపు వారు.
2) ఆదాయపు పన్ను పరిధిలోనికి రాని వారు.
3) ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ మరియు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ సదుపాయం లేనివారు.
4) అసంఘటితరంగ కార్మిక కేటగిరిలలో తప్పనిసరిగా పనిచేస్తూ ఉండాలి.

అసంఘటిత రంగ కార్మికులు ఎవరంటే: వ్యవసాయ మరియు అనుబంధ ఉపాధుల పనివారు:

చిన్న సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, ఉద్యానవనాల పనివారు, నర్సరీలు, పాడి పరిశ్రమ, ఉమ్మడి వ్యవసాయదారులు, మత్స్యకారులు, భవన మరియు దాని అనుబంధ రంగాలలో పనిచేసేవారు – తాపీ, తవ్వకం, రాళ్లు కొట్టేపని, సెంట్రింగ్, రాడ్ బెండింగ్, ప్లంబింగ్, సానిటరీ, పేయింటర్, టైల్స్, ఎలక్ట్రిషియన్, వెల్డింగ్, ఇటుక, సున్నం బట్టీలు, రిగ్గర్లు, కాంక్రీట్ మిక్సర్, బావులు తవ్వడం/పూడిక తదితరులు,

అప్పారెల్ – టైలరింగ్, ఎంబ్రాయిడరీ, డ్రెస్ మేకర్స్.

ఆటో మొబైల్ & రవాణా రంగం -- డ్రైవర్లు, హెల్పర్లు.

చేతి వృత్తుల పనివారు – చేనేత, కమ్మరి, స్వర్ణకారులు, కుమ్మరి, క్షౌరవృత్తి, బ్యూటి పార్లర్లలో పని చేసేవారు, చర్మకారులు, రజకులు.

స్వయం ఉపాధి – వీధి వ్యాపారులు, తోపుడు బండి వ్యాపారస్తులు, ఇంటి వద్ద వస్తువులు తయారీ, చిరు వ్యాపారులు, కల్లుగీత, కళాకారులు, రిక్షా కార్మికులు, బీడి కార్మికులు, చెత్త ఏరేవారు.

సేవారంగం పనివారు – ఇళ్ళల్లో పనిచేసే పాచి పనివారు, కొరియర్ బాయ్స్, ఇంటి వద్ద రోగులకు సేవలు అందించేవారు, కమీషన్ మీద వస్తువులు సరఫరా చేసేవారు.

ప్రభుత్వ పథకాల అమలు పని వారు ఉపాధి హామీ పథకం వర్కర్లు, ఆశా వర్కర్లు ,స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీలు, మిడ్ డే మిల్ వర్కర్లు, విద్యా వాలంటీర్లు, గ్రామ / వార్డు వాలంటీర్లు.

హమాలీలు – లోడింగ్, అన్ లోడింగ్.

దుకాణాలు / సంస్థలలో పనిచేసే (ఈపీఎఫ్, ఈఎస్ఐ లేని) వారు, ఆహార పరిశ్రమ -- బేకరీ, పాల ఉత్పత్తులు, ఫాస్ట్ ఫుడ్ తయారీదారులు, వలస కార్మికులు

### నమోదు కావడానికి కావలసిన పత్రాలు

1. ఈ క్లే వై సి ఈ కేవైసీ కలిగిన ఆధార్
2. ఆధార్ అనుసంధానమైన మొబైల్ ఫోన్ నెంబరు.
3. ఆధార్ నెంబర్ ఎంటర్ చేయగానే మొబైల్ ఫోన్ నెంబరుకు ఓటిపి వస్తుంది.
4. ఓటిపి సదుపాయం లేనివారు బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ లేదా ఐరిస్ ద్వారా రన్నింగ్లో ఉన్న బ్యాంకు అకౌంట్ మరియు ఐఎఫ్ఎస్సి కోడ్.

**ఎక్కడ నమోదు చేసుకోవాలి:** మీ సమీప ప్రాంతాలలోని గ్రామ / వారు సచివాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్ల సిఎస్సి లో నమోదు చేసుకోవచ్చు. నమోదు చేసుకున్న వెంటనే కార్డు జారీ చేయబడును.

**ముఖ్యగమనిక : నమోదుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. పూర్తిగా ఉచితం.**

మరిన్ని వివరాలకు మీ సమీపంలోని గ్రామ / వార్డు సచివాలయాలు సిఎస్సి సెంటర్లు లేదా కార్మిక శాఖ కార్యాలయములు సంప్రదించాలని తెలిపారు

తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి లో నమోదు చేసుకున్న కార్మికులకు కొత్తగా ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ విధానంలో చేకూరి లబ్ధి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.

–సహజ మరణం బీమా లక్ష నుండి రెండు లక్షల వరకు పెంపు.

– ప్రమాదవశాత్తు మరణం బీమా 6 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు.

అంగవైకల్ల సహాయము ప్రమాదవశాత్తు పూర్తి శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 5 లక్షల ఆర్థిక సహాయం.

–ప్రమాదవశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యము కలిగిన వారికి నాలుగు లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయవులను. ప్రతి ఒక్కరు కూడా మీ సేవలో అప్లై చేసుకుని కల్వకుర్తి కార్మిక శాఖ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఉపసర్పంచ్ రసమళ్ల కృష్ణయ్య, వార్డు సభ్యులు పరిసరాములు. కోనేరు ఎన్జీవో ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు. కల్వకుర్తి లేబర్ ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ సప్తగిరి. సి ఎఫ్ ఎల్ సంస్థ ప్రతినిధి ఎన్ శ్రీనివాస్. సి ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.



## సిరిసిల్లలో గుండెపోటుతో 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ మృతి

### నివాళులర్పించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** సిరిసిల్ల మున్సిపల్ 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ గుండెపోటుతో కన్నుమూశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాసర్ల పద్మ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా 27వ వార్డులో పోటీ చేసి విజయం సాధించారు. కాసర్ల పద్మ మృతి సమాచారంతో కేటీఆర్సిరిసిల్లకు చేరుకుని పద్మ భౌతిక కాయానికి నివాళులను అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## వేసవి శిక్షణ శిబిరం క్రీడాకారులకు అల్పాహారం పంపిణీ

**నడిగూడెం, అక్షిత న్యూస్:** బాస్కెట్ బాల్ జాతీయ కోచ్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న నడిగూడెం గ్రామానికి చెందిన షేక్ ఇసాక్ నడిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో వేసవి కబడ్డీ శిక్షణ శిబిరంలో



శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు శుక్రవారం అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు కబడ్డీలో క్రీడాకారులకు ఉచిత శిక్షణ అందజేస్తున్న పీడీ నాగేశ్వరరావును ఈ సందర్భంగా ఇసాక్ సత్కరించారు. కార్యక్రమంలో అంజన్,శిక్షణ పొందుతున్న క్రీడాకారులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు రావద్దు

### లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### వడ్ల కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను పోలీసులు నిరంతరం పర్యవేక్షించాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి :** రానున్న రోజుల్లో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వడ్ల లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్ యాజమాన్యానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. భూపాలపల్లి




జిల్లా గోర్లవీడు గ్రామంలోని వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మిల్లులో వడ్ల నిల్వ, ప్రాసెసింగ్ విధానం ఎలా ఉందో గమనించారు..రోజుకు ఎంత మేర వడ్లు స్వీకరిస్తున్నారనే అంశాలపై మిల్లు యజమానులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వడ్ల లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.. రోజువారీ వడ్ల కొనుగోలు, ఎగుమతులపై నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని ఎస్పీ ఆదేశించారు.

## జోగుగూడెంలో నూతనంగా ఏర్పడిన గ్రామ కాంగ్రెస్ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే కోరం

**ఖమ్మం /అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుజ్జర్లపూడి రాంబాబు నియామకం తర్వాత మొదటిసారిగా మండలంలో ఏర్పాటైన జోగుగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీని శుక్రవారం నాడుఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్ టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ సరిరాం నాయక్ ల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గ్రామంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న

గ్రామ సంఘ భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఇస్లావత్ ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీర భీముడు జరపల రవీందర్ వైస్ ప్రెసిడెంట్ ధరావత్ సుక్య జనరల్ సెక్రెటరీ జరపల బన్సీలాల్ కార్యదర్శిగా దారావత్ బద్య మరియు కమిటీ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను వర్గాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందేటట్లుగా కృషి చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని పటిష్ట స్థితికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



గ్రామ కార్యవర్గ సభ్యులు జరపల కుమార్ బానోత్ రాజకుమార్ జరపల నెహ్రూ మాళోత్ కుమార్ జరపల వినాయకుడు భూక్య విజయ్ అజ్మీర సురేష్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ సింగం వెంకన్న సిరిపురపు కోటయ్య పుచ్చకాయల అప్పారావు ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య జరపల లక్ష్మణ్ నాయక్ హట్కర్ శంకర్ జరపల ఫుల్ సింగ్ భూక్య లక్ష్మణ్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు కొంటాం

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** కల్లాలపై ఉన్న చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు..ప్రతిపక్ష నాయకులు అర్ధపర్థం లేని ఆరోపణలుచేస్తూ కాలం గడుపు తున్నారన్నారు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అకాల వర్షాల వల్ల రైతులకు ఎలాంటి నష్టం వాటిల్ల కూడదని మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఇచ్చిన హామీ అమలు చేస్తామని తెలిపారు. కొంతమంది దీన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాలని చూస్తున్నారని రాష్ట్ర రైతాంగం గుర్తించాలని కోరారు. అక్కడక్కడ హమాలి కొరతతో కొంత ఇబ్బంది ఏర్పడితే ఆ సమస్యను రాష్ట్రవ్యాప్తంగా ఉన్నట్లు చూపించడం సరికాదు అన్నారు. పకృతి వైపరీత్యం సంభవించినప్పుడు ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందో చూడాలని ప్రతిపక్షాలను ప్రశ్నించారు.



కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రతిపక్షాలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు..వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో పని చేస్తుందని అన్నారు..ప్రతిపక్ష పార్టీలు కావాలనే రైతులను అయోమయానికి గురిచేస్తున్నాయని మంత్రి విమర్శించారు.. రైతులెవరు భయపడవద్దని ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు..ఈ కార్యక్రమంలో కాటారం వ్యవసాయ కమిటీ చైర్పర్సన్ పంతకాని తిరుమల, వైస్ చైర్మన్ బ్రమారెడ్డి డైరెక్టర్లు శ్రీనివాస్ రమేష్ రామకృష్ణ , రైతులు పాల్గొన్నారు..

## కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

### అపరల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ వేగవంతంగా చేయాలి

### ధాన్యం తరలింపునకు సరిపడా వాహనాలు సమకూర్చాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ వేగవంతం చేయడం, అపరల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ శుక్రవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 33 వేల 758 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు వర్షం కారణంగా ధాన్యం తడవకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో మరింత వేగం పెంచాలని, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా సజావుగా పూర్తి




చేయాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలను ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం అపరల్ పార్క్ కు తరలించాలని, తద్వారా వాహనాలు తొందరగా అన్ లోడింగ్ జరిగి అవసరమైన కేంద్రాలకు వాహనాలను పంపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు.

వాహనాల కొరత లేకుండా సరైన పర్యవేక్షణ చేయాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చూడాలని సూచించారు. తుది దశలో ఉన్న కొనుగోలు కేంద్రాలకు వాహనాలను పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# ఖమ్మంలో ఉత్సవంలా పులిపాటి దంపతుల జన్మదినోత్సవ వేడుకలు

**-కేక్ కటింగ్‌లు, అన్నదానాలు చీరల పంపిణీ పండ్ల పంపిణీతో ఖమ్మంలో సంబరాలు**

**-కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం నగరంలో ప్రముఖ విద్యావేత్త సామాజిక సేవకుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్- పద్మప్రియ దంపతుల జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఖమ్మం పౌరసమితి ప్రధాన కార్యాలయం స్టేషన్ రోడ్డులోని డాక్టర్ పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సవ వాతావరణాన్ని తలపించాయి. భారీ కేక్ కటింగ్‌తో పాటు నిరుపేదలకు మహా అన్నదానం మహిళలకు చీరల పంపిణీ రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ ఒకే రోజు పులిపాటి ప్రసాద్ - పద్మప్రియ దంపతుల జన్మదినోత్సవం జరగడం అరుదైన విశేషమని అన్నారు. ప్రజాసేవ పట్ల అంకిత భావంతో ముందుకు సాగుతున్న ఈ దంపతులు మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకుంటూ సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు.







లక్షలాది మంది విద్యార్థులకు నర్సింగ్ విద్యను అందిస్తూ తెలంగాణ వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరింపజేస్తున్న డాక్టర్ పులిపాటి ప్రసాద్ సేవలు ప్రశంసనీయమని దీపక్ చౌదరి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

పులిపాటి దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ నిరుపేదలకు పెద్దన్నయ్యగా విద్యార్థులకు మార్గదర్శకులుగా సమాజానికి సేవలందిస్తూ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు అభిమానులు శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. ఖమ్మం నగరంలో జరిగిన ఈ జన్మదిన వేడుకలు ప్రజల ఆదరణతో నిజమైన ప్రజా ఉత్సవంగా నిలిచాయి.

**ఘనంగా ఖమ్మంలో వేడుకలు**

ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదగా ది.12-05-2008 న వాగ్దేవి విద్యా పురస్కారం అందుకున్న డా॥ పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి

ఉదయం 7 గంటలకు గొల్లగూడెం శంకర మఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీకృష్ణ గోశాలలో గోవులకు గోపూజ గోగ్రాసం సమర్పణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉదయం 8:30 గంటలకు రోగులకు పండ్ల పంపిణీ స్టేషన్ రోడ్ లో పౌరసమితి కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమాలు జరిగాయి. డా॥ పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్లో మహా అన్నదానం, పేదలకు వస్త్రదానం నిర్వహించారు. పులిపాటి ప్రసాద్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు సంబరంగా జరిగాయి. పేద విద్యార్థులు 11 మందికి ఉచిత విద్యా విరాళం కార్యక్రమం జరి గింది. ఖమ్మం పౌర సమితి వ్యవస్థాపకులు పులిపాటి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్- పద్మప్రియ దంపతుల జన్మదిన వేడుకలు ఖమ్మం పులిపాటి కాంప్లెక్స్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం పౌర సమితి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి సీతచంద్రావు ఖమ్మం పౌర సమితి సభ్యులు హాజరైనారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. డాక్టర్ పులిపాటి ప్రసాద్ పద్మప్రియ దంపతుల జన్మదిన సందర్భంగా పులిపాటి కాంప్లెక్స్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు నాగడ్ల దీపక్ చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం పౌర సమితి నాయకులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ పాల్వాయి వెంకటేశ్వర్లు గోళ్ళ రాధాకృష్ణమూర్తి మాశెట్టి వరప్రసాద్ అపోవా కృష్ణమూర్తి కొదమూరు జగన్నాథం కొంకిమళ్ళ మృత్యుంజయ గుప్త సిద్ధంశెట్టి శ్రీకాంత్ బొగ్గవరపు సతీష్ కొదుమూరి భద్రయ్యటి. సంతోష్ చక్రవర్తి చెరుకూరి రాజీ కందిబండ భిక్షమయ్య ధనుంజయ డి శ్రీనివాస్ పుల్లారావు దోకుపర్తి సుబ్బారావు వివి సుబ్బారావు మాజీ కార్పొరేటర్ కూరాకుల వలరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నపూర్ణ దామ స్వరూప జ్యోతి ప్రతిభ రెడ్డి రామకృష్ణ శ్రీకాంత్ కోసూరు ప్రసాద్ కోనేటి నారాయణ పాలకుర్తి నాగేశ్వరరావు బాణాల లక్ష్మణ్ పాల్వంచ రామారావు పులిపాటి కళాశాల సిబ్బంది శ్రీకాంత్ నీరజ ప్రతాప్ శ్వేత సాయిశ్రీ, వసంత లాల్ బీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ TRSMA నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

నందిపేట్ మరియు డొంకేశ్వర్ ఉమ్మడి మండలాల TRSMA (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) నూతన కార్యవర్గ ఎన్నికలు ఈ రోజు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలు తాజా మాజీ అధ్యక్షులు, సిద్ధార్థ హైస్కూల్ నందిపేట్ కరస్పాండెంట్ చుక్కబొట్ల దేవన్న అధ్యక్షతన, జిల్లా జనరల్ సెక్రటరీ గోజూరి అరుణ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పండ్ల రమేష్, జిల్లా జాయింట్ సెక్రటరీ గన్నారం చిరంజీవిల ఆధ్వర్యంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయి.




ఈ సందర్భంగా TRSMA నూతన అధ్యక్షులుగా భారతి విద్యానికేతన్ తల్వేద కరస్పాండెంట్ కళ్లెం చిన్నారెడ్డి, జనరల్ సెక్రటరీగా ఫ్రొబెల్ హై స్కూల్ డొంకేశ్వర్ కరస్పాండెంట్ బద్దం రఘు, కోశాధికారిగా సాయి ప్రసన్న విద్యాలయం కరస్పాండెంట్ శ్రీ మ్యాక సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, విద్యాసంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గత కార్యవర్గ సభ్యుల సేవలను సభలో ప్రత్యేకంగా అభినందించారు. సంఘ అభివృద్ధికి వారు అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు సభ్యులు కొనియాడారు.

మాజీ అధ్యక్షులు చుక్కబొట్ల దేవన్న మాట్లాడుతూ, TRSMA సంఘం ఎల్లప్పుడూ ప్రైవేట్ విద్యాసంస్థల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంది. గత కార్యవర్గం అందరి సహకారంతో విజయవంతంగా పని చేసింది. నూతన కార్యవర్గం మరింత సమర్థవంతంగా పని చేసి ప్రైవేట్ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని నమ్ముతున్నాను" అని తెలిపారు.

నూతన అధ్యక్షులు కళ్లెం చిన్నారెడ్డి మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన అన్ని పాఠశాలల కరస్పాం డెంట్లకు కృతజ్ఞతలు. TRSMA సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రైవేట్ పాఠశాలల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, విద్యా ప్రమాణాల అభివృద్ధికి కృషి చేయడం మా ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు.

కార్యక్రమం అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.



# తెలంగాణ స్టేట్ పాలిటెక్నిక్ ప్రథమ ర్యాంకర్ మహమ్మద్ అర్ఫాజ్ అలీకి సన్మానం

**సత్తుపల్లి మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో అభినందించిన ఎమ్మెల్యే మట్టా**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రతిభావంతుడైన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్. విద్యార్థి తండ్రి మహమ్మద్ అఫ్జల్ కు కూడా ఘన సత్కారం చేశారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన "ప్రజా పాలన - ఇందిరా మహిళా శక్తి" కార్యక్రమం సరికొత్త స్ఫూర్తికి వేదికైంది. తెలంగాణ రాష్ట్ర పాలిటెక్నిక్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలోనే ప్రథమ ర్యాంకు సాధించి, సత్తుపల్లి నియోజకవర్గానికి తీరని కీర్తి ప్రతిష్టలు తీసుకునివచ్చిన విజనరీ విద్యార్థి మహమ్మద్ అర్ఫాజ్ అలీని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే విద్యార్థి అర్ఫాజ్ అలీకి శాలువా కప్పి ఆశీర్వదించారు. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి, పట్టుదల, క్రమశిక్షణతో చదివి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం సత్తుపల్లి ప్రాంతానికే గర్వకారణమని ఆమె కొనియాడారు.

**తండ్రి పట్టుదలకు దక్కిన గౌరవం**

కుమారుడి ఉన్నత చదువుల కోసం, అతని విజయం వెనుక నిరంతరం శ్రమించిన అర్ఫాజ్ అలీ తండ్రి మహమ్మద్ అఫ్జల్ ని కూడా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సత్కరించారు. పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, అర్ఫాజ్ అలీ లాంటి ఎందరో యువతకు ఈ విజయం ఒక పెద్ద స్ఫూర్తి అని ఆమె పేర్కొన్నారు.

"సత్తుపల్లి మట్టిలో ఎంతోమంది మేధావులు, ప్రతిభావంతులు ఉన్నారు అనడానికి అర్ఫాజ్ అలీ సాధించిన విజయమే నిదర్శనం. ఇలాంటి విజనరీ విద్యార్థులను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత. అర్ఫాజ్ అలీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను. మా ప్రభుత్వం తరపున ప్రతిభ గల విద్యార్థులకు ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుంది. విజనరీ కోచింగ్ సెంటర్ భవిష్యత్తులో అనేక విజయాలు సత్తుపల్లి ప్రాంతానికి అందించాలని కోరుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెహానా కమలపాషా, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత వేణు , మున్సిపల్ కమిషనర్ నరసింహ, చల్లగుళ్ల నరసింహారావు, విజనరీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు జొన్నలగడ్డ రాజు, కంచపోగు గోపాలరావు, ఖమ్మంపాటి రామకృష్ణ ,పట్టణ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అర్ఫాజ్ అలీకి శుభాకాంక్షలు తెలిపారు.

# జీలుగుపల్లి అంగన్వాడి సెంటర్లో 1000 రోజుల గోల్డెన్ సెలబ్రేషన్

**- గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్**

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** ప్రజాపాలన 99 రోజుల్లో భాగంగా శుక్రవారం జీలుగుపల్లి అంగన్వాడి సెంటర్లో 1000 రోజుల గోల్డెన్ సెలబ్రేషన్ జరుపుకోవడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం జీలుగు పల్లి గ్రామ పంచాయతీ అంగన్వాడి సెంటర్‌లో గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్ మరియు అంగన్వాడి టీచర్ స్వర్ణలత ప్రజా పాలన 99 రోజుల్లో భాగంగా ఈరోజు గోల్డెన్ సెలబ్రేషన్ జరుపుకోవడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో బాలింతలకు వేసవికాలంలో జాగ్రత్తలు పాటించాలని అంగన్వాడి టీచర్ సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్ అంగన్వాడి టీచర్ స్వర్ణలత మేడం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

